# సంగ్రహణాత్మక మూల్యాంకనం-3
# తెలుగు (ప్రథమభాష) మాదిరి ప్రశ్నాపత్రం
# పేపర్-I పార్టు - A & B

**మార్కులు : 40** **సమయము : గం॥ 2.45 ని॥**

సూచనలు :
1. ప్రశ్నపత్రంలో పార్ట్-ఎ, పార్ట్-బి అనే విభాగాలుంటాయి.
2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు వ్రాయాలి.
3. పార్ట్-బి ప్రశ్నలకు ప్రశ్నపత్రంలోనే సమాధానాలు వ్రాసి, జవాబుపత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.
4. మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2-30 ని॥లు జవాబులు వ్రాయడానికి కేటాయించబడింది.
5. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది. మిగిలిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

## పార్టు - ఎ

**I. అవగాహన - ప్రతిస్పందన (12 మార్కులు)**

1. అ. ఈక్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 4 × 1 = 4మా.

తన చూపంబుధిమీద జాచి శ్రవణ ద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటీ సీమంబులన్ బూన్చితో
క నభోవీధికి బెంచి యంఘ్రులిరియంగా బెట్టి బిట్టూది గ్ర
క్కున నక్కొండ యడంగద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్

లేదా

శివరాజంతట మేల్ముసుంగు దెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిబోలు నాయవనకాంతా రత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱగ జూచిపల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవ భూజంగమ పుణ్యదేవతలు మాతా! తప్పుసైరింపుమీ!

ఆ. కింది పద్యాలలో ఒకదానిని పూరించి భావాన్ని రాయండి. 4 × 1 = 4మా.

2. అ. ఉరుగుణవంతు.....................................................

.................................................................

..........................................................................

......................................తాలిమినీయదె వెన్న భాస్కరా!

లేదా

అ. అనవుడు నల్లనవ్వి ...................................................

..........................................................................

..........................................................................

...................................................యభీప్సితాన్నముల్

ఇ. కింది పరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 4మా.

అమరావతి అద్భుతమైన శిల్పకళలకు కాణాచి. అశోకుడు నిర్మించిన మహాబౌద్ధ స్తూపానికి ఆచార్య నాగార్జునుడు మహాప్రాకారాన్ని నిర్మించాడు. క్రీ॥శ॥ 1779 లో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వేయరుగా పనిచేసిన 'కల్నల్ కాలిన్‌మెకంజీ' అమరావతి శివారు ప్రాంతంలో వున్న దీపాలదెన్నె అని పిలిచే మట్టిదిబ్బ దగ్గర చెల్లాచెదురుగా పడిఉన్న అద్భుత శిల్పసంపదను గుర్తించాడు. అమరావతి స్తూపం సమున్నత దశలో ఉన్నప్పుడు ఇక్కిడి బౌద్ధబిక్షువులు ప్రతిరోజూ ఇక్కడ వేలాదిగా దీపాలు వెలిగించేవారట. అందువల్ల ఈ ప్రదేశానికి 'దీపాలదిన్నె' అనే పేరు వచ్చింది. బుద్ధుని జీవితఘట్టాలను శిల్పాలుగా మలచడానికి వితరణ చేసిన వారిపేర్లు శాసనాలలో లిఖించారు. ఒక చర్మకారుడు పూర్ణకుంభ శిల్పాన్ని తన వంతుగా దీపాల దిన్నెపై చెక్కించాడు. అనాదరణకు గురైన ఆ శిల్పసంపద అతడిని ఆకర్షించింది. ఆ శిల్పసంపద గురించి ఆంగ్లప్రభుత్వానికి తెలియజేశాడు.

3. దీపాల దిన్నెకు ఆ పేరు ఎలా వచ్చింది?

4. అనాదరణకు గురైన శిల్పసంపద అందరిని ఆకర్షించదానికి కారణం ఏమైయుంటుంది?

5. కల్నల్ కాలిన్ మెకంజీ ఏమి చేశారు?

6. నవ్యాంధ్ర రాజధానిని అమరావతిగా ఏర్పరుచుటకు ప్రత్యేకత ఏమిటి?

## II. స్వీయరచన (18 మార్కులు)

ఈ. ఈక్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 4×2 = 8మా.

7. అనాథ బాలల జీవితాలలో గోరంతదీపాలు వెలిగించిన పాఠ్యభాగ రచయిత పులికంటి కృష్ణారెడ్డి గారి గురించి వ్రాయుము.

8. సముద్రలంఘనం పాఠ్యాంశ నేపథ్యం రాయండి ?

9. అర్థములు నిత్యములుగావు, యవ్వనము ఝురీవేగతుల్యము వీటిని గురించి మీరు ఏమి అర్థం చేసుకున్నారో రాయండి.

10. 'అతిథి దేవోభవ' అనే భారతీయ సంప్రదాయాన్ని కవి ఎలా వర్ణించాడు?

ఉ) ఈక్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాలలో సమాధానాలు రాయండి. 2×5 = 10మా.

11. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

లేదా

మానవచరిత్రలో అన్నీ గొప్పరోజులే, అన్నీ పర్వదినాలే అని చెప్పిన కవి భావనను మాణిక్యవీణ పాఠమాధారముగా వివరించండి.

12. పల్లెటూరి జీవితం ఎప్పుడు మనోహరంగా వుంటుందో, మనము ఏమిచేస్తే పల్లెటూళ్ళు మానవ సంఘానికి ఆనందాన్ని పంచగలుగుతాయో రచయిత భావనను విశ్లేషించండి.

లేదా

పక్షి ప్రపంచంలోని మనోహరమైన దృశ్యాలేవి? అవి చిత్రగ్రీవానికి ఎలా సంభవించాయో మీ సొంతమాటల్లో రాయండి.

## సంగ్రహణాత్మక మూల్యాంకనం-III
## తెలుగు (ప్రథమభాష) పేపర్-I
## 10వ తరగతి పార్టు-B

**మార్కులు : 10** **సమయము : 30 ని॥**

**విద్యార్థి పేరు : .............................................................. సెక్షన్ : .................. రోల్ నెం. ...........**

| విద్యాప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | వ్యక్తీకరణ-సృజనాత్మకత | భాషంశాలు | మొత్తం |
|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | | | | |
| కేటాయించిన మార్కులు | | | | |
| పొందిన మార్కులు | | | | |
| గ్రేడు | | | | |

**విద్యార్థులకు సూచన :**

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. విభాగం-ఆ (పార్టు-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రంనందే రాసి విభాగం-అ (పార్ట్-ఎ) కి సమాధానపత్రమును జతచేసి ఇవ్వవలెను. $20 \times {}^{1}/_{2}$ = 10మా.

### పార్టు - బి

**III. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణాంశాలు)**

**ఈక్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగా ఇవ్వబడిన కుండలీకరణాలలో ఆ సమాధానపు అంకెను నమోదుచేయండి.** $20 \times {}^{1}/_{2}$ = 10మా.

1. <u>అసురులు</u> అనగా (గీతగీసిన పదానికి అర్థం గుర్తించండి) ( )
   1) దేవతలు 2) పాములు 3) రాక్షసులు 4) గంధర్వులు
2. ఉపాధ్యాయుని <u>దగ్గర</u> ఉంటే విజ్ఞానం పెరుగుతుంది. (గీతగీసిన పదానికి అర్థం గుర్తించండి) ( )
   1) స్థిరము 2) చేరువ 3) దూరంలో 4) అల్లంత దూరంలో
3. మన ఆంధ్రప్రదేశ్ <u>కీర్తి</u> పతాకం వినువీధులలో రెపరెపలాడాలి. (గీతగీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి) ( )
   1) గొప్పతనం, చిన్నతనం 2) యశస్సు, ఖ్యాతి 3) వైభవం, వైయక్తికం 4) పరిమళం, పారిజాతం

4. ఈ రేయి తమస్సు దట్టముగా అలుముకుంది. (గీతగీసిన పదానికి పర్యాయపదాలు రాయండి) ( )

1) తమము, చీకటి 2) రాత్రి, పగలు 3) సందె, వెలుగు 4) మసక, వెలుతురు

5. గృహమును ధరించునది (వ్యుత్పత్యర్థము రాయుము) ( )

1) భార్య 2) సతీమణి 3) పురంధ్రి 4) నారీమణి

6. చిత్రమైన వర్ణాలతో కూడిన కంఠము కలది (వ్యుత్పత్యర్థము రాయండి) ( )

1) కోడిపుంజు 2) పాలపిట్ట 3) బాతు 4) చిత్రగ్రీవము

7. మంచి గొనములు అలవరచుకోండి. (గీతగీసిన పదానికి ప్రకృతి పదమును గుర్తించండి) ( )

1) కొనములు 2) గోనములు 3) గుణములు 4) మణులు

8. అమెరికా యాత్ర ఆనందంగా గడిచింది. (గీతగీసిన పదానికి వికృతి పదం గుర్తించండి) ( )

1) యతర 2) జాతర 3) జైత్ర 4) యతనము

9. మామిడి పండు తింటే ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం (గీతగీసిన పదాలకు నానార్థము గుర్తించండి) ( )

1) వనము 2) ఫలితము 3) ఫలము 4) సుఖం

10. ఆ పాట విన్నప్పుడు మనసు ఉప్పొంగి తనువు రోమాంచితమయినది. (గీతగీసిన పదానికి నానార్థము గుర్తించండి) ( )

1) విజృంభణ 2) నిట్టవొడుచు 3) పల్లెపడుచు 4) దారి ముడుచు

11. 'వాఙ్మయము' అభివృద్ధి చెందడం భాష లక్షణం (గీతగీసిన పదం సంధి) ( )

1) గసడదవాదేశసంధి 2) ప్రాతాదిసంధి 3) అనునాసికసంధి 4) గుణసంధి

12. 'పుణ్యావాసము' ను పవిత్రంగా చూడాలి. (గీతగీసిన పదానికి సంధి విడదీయండి) ( )

1) పుణ్య+వాసము 2) పున్నె+వాసము 3) పుణ్ణె+నివాసము 4) పుణ్య+ఆవాసము

13. 'మానవచరిత్ర' లో ప్రతి నిముషం విలువైనదే. (గీతగీసిన పదం ఏ సమాసం) ( )

1) ద్విగు సమాసము 2) షష్ఠితత్పురుష సమాసము

3) విశేషణ ఉత్తరపదకర్మధారయము 4) నఞతత్పురుష సమాసము

14. సంభావన పూర్వపద కర్మదారయ సమాసమునకు ఉదాహరణ ( )

1) రాతిమేఘము 2) భారతదేశము 3) మనోరథము 4) క్రియాశీలము

15. న, జ, భ, జ, జ, జ, ర ఏ పద్యానికి చెందిన గణాలు ( )

1) మత్తేభము 2) ఉత్పలమాల 3) చంపకమాల 4) శార్దూలము

16. శార్దూలము పద్యములో యతి ఎన్నవ అక్షరము ( )

1) 10 2) 11 3) 13 4) 14

17. అనల జ్యోతుల నీ పతివ్రతలఁ బాపాచారువైడాయు భూ (ఏ పద్యపాదమో గుర్తించండి) ( )

1) ఉత్పలమాల 2) చంపకమాల 3) శార్ధూలం 4) మత్తేభము

18. 'మానవా నీ ప్రయత్నం మానవా!' ఈ వాక్యంలో అలంకారాన్ని గుర్తించండి. ( )

1) యమకము 2) ముక్తపదగ్రస్తము 3) లాటానప్రాసము 4) వృత్త్యానుప్రాసము

19. మా పొలంలో బంగారం పండింది. (ఈ వాక్యంలో ఉన్న అలంకారం ఏది? ( )

1) ఉపమా 2) ఉత్ప్రేక్ష 3) రూపకం 4) అతిశయోక్తి

20. ఒకేపదాన్ని అర్థం ఒకటే అయినా తాత్పర్యబేధంతో ప్రయోగించడాన్ని ఏ అలంకారం అంటారు ( )

1) వృత్త్యానుప్రాసము 2) లాటానుప్రాసము 3) ఛేకానుప్రాసము 4) యమకము